# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

గురువారం | 21 మార్చి, 2024 | పేజీలు : 06


## నూతన గవర్నర్‌కు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి సురేఖ

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** రాజ్ భవన్‌లో నిర్వహించిన తెలంగాణ గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ ప్రమాణస్వీకార కార్యక్రమానికి అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ బుధవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా పదవీ బాధ్యతలు చెపట్టిన గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ కి మంత్రి సురేఖ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రి సురేఖ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం చేపట్టిన సంక్షేమ యజ్ఞానికి సంపూర్ణ సహకారం అందించాలని గవర్నర్ ని కోరారు..



# అకాల వర్షానికి పంటలు నష్టం..





**ప్రజాపక్షం/బెజ్జంకి:** మండలంలో మంగళవారం కురిసిన అకాల వర్షానికి మొక్క జొన్న,మామిడి తోటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి.వడ్లూర్,బేగంపేట,గూడెం,లక్ష్మీపూర్,రేగులపల్లి,చీలాపూర్ గ్రామాల్లో మొక్కజొన్న పంటలు పూర్తిగా నేలమట్టం కావడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నష్టపోయిన పంటలను సంబంధిత అధికారులు అంచనా వేసి ప్రభుత్వం ఆర్థిక పరంగా ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

**నష్ట పోయిన పంటలను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు..**

అకాల వర్షంతో పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని రైతులు అధైర్యపడోద్దని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు ముక్కీస రత్నాకర్ రెడ్డి అన్నారు.మంగళవారం మండలంలో కురిసిన అకాల వర్షంతో నష్ట పోయిన పంటలను స్థానిక ఎంఎల్ఏ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు బుధవారం స్థానిక నాయకులతో కలిసి నష్టపోయిన పంటలను పరిశీలించారు.ఈ అకాల వర్షానికి పంటలు నష్టం..కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఐదు నూతన పోలింగ్ బూతుల ఏర్పాటు

**ప్రజాపక్షం/వెల్దుర్తి:** జిల్లాలోని మెదక్ నియోజకవర్గంలో మూడు, నర్సాపూర్ నియోజకవర్గంలో రెండు నూతనంగా పోలింగ్ బూతులను ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. బుధవారం మాసాయిపేట మండలంలోని రమాంతాపూర్ తాండ ఏర్పాటు చేస్తున్న పోలింగ్ బూతులను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఎంత మంది ఓటర్లు ఉన్నారని అక్కడే ఉన్న నర్సాపూర్ ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి, మాసాయిపేట తహసీల్దార్ జ్ఞానజ్యోతి, ఎంపీడీవో జగదీశ్వరచారిలను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తండాలో పోలింగ్ బూతును ఏర్పాటు చేయడం జరుగుతుందని, పోలింగ్ శాతాన్ని పెంచాలని ఆయన తండా వాసులకు సూచించారు. గ్రామంలో మిషన్ భగీరథ నీళ్ల సరిగా సరఫరా కావడం లేదని, బోర్ల ద్వారా నీటిని వినియోగించుకుంటున్నామని మాజీ సర్పంచ్ ఫకీరా కలెక్టర్ దృష్టికి తీసువచ్చారు. స్పందించిన కలెక్టర్ వెంటనే సమస్యను పరిశీలించడానికి అధికారులకు ఆదేశాలను జారి చేస్తానని కలెక్టర్ తెలిపారు.

స్థానిక పాఠశాలకు సంబంధించిన స్థలం ఎంత మేర ఉందని కలెక్టర్ ప్రశ్నించారు. 10గుంట స్థలం ఉందని సర్వేయర్ తెలపడంతో అంతస్థలం కనిపించడం లేదని వెంటనే సర్వే చేయించాలని సర్వేయర్ నర్సింలు, ఆర్ఐ ధన్‌సింగ్‌ను కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### ప్రెస్ అకాడమీ చైర్మన్‌ను కలిసిన
## ప్రజాపక్షం ములుగు జిల్లా ప్రతినిధి



**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన కె శ్రీనివాస్‌రెడ్డిని ములుగు జిల్లా ప్రజాపక్షం జిల్లా ప్రతినిధి ఆలుగొండ రమేష్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజాపక్షం ఎడిటర్‌గా ఉండి పత్రికలో ఎన్నో అద్భుతమైన వార్తలు రిపోర్టర్లు అందించాలని ప్రతి రిపోర్టర్‌కు ధైర్యం ఇచ్చిన ఘనత శ్రీనివాస్‌రెడ్డికి దక్కుతుందన్నారు. అందువలన కాంగ్రెస్ ప్రభుత్వ ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా ఇవ్వడం చాలా సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు పాల్గొన్నారు.

# ఆరూరి ఆధ్వర్యంలో బిజెపిలో చేరిన బిఆర్ఎస్ నాయకులు

**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** రానున్న పార్లమెంటు ఎన్నికల్లో అభివృద్ధికి అండగా నిలుస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని బీజేపీకి ప్రజలు ఓటు వేసి ఫిర్ ఏక్ బార్ మోడీ సర్కారుకి మద్దతు ఇవ్వాలని బీజేపీ నాయకుడు, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్ అన్నారు. బుధవారం బీజేపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ ఐనవోలు మండలంలోని ఒంటిమామిడిపల్లి, ఐనవోలు, వర్ధన్నపేట, ఏనుమాముల నుంచి పలువురు బీఆర్ఎస్ నాయకులు ఆరూరి ఆధ్వర్యంలో బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మార్తినేని ధర్మారావు సమక్షంలో బీజేపీలో చేరారు. బీజేపీలో చేరిన మాజీ ఎంపీటీసీ పెండ్లి తిరుపతిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ కొట్టం రాజు, మాజీ వార్డుసభ్యుడు ఆత్మకూరు వెంకటేశ్వర్లు, 14వ డివిజన్ బీఆర్ఎస్ ఉపాధ్యక్షుడు పత్రి సుభాష్, జైపాల్, గూడ రాజిరెడ్డి, గోనె రాజు, పెంతల అశోక్, పెండ్లి ప్రశాంత్, ప్రవీణ్, నర్సింహ, రాంగోపాల్ వర్మ, నాగరాజు, ఆగారెడ్డి, మోహన్, రాజేశ్, సునీల్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, కార్పోరేటర్ గురుమూర్తి శివకుమార్‌రావు, అమరేందర్‌రెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు, పార్లమెంటు కన్వీనర్ తాళ్లపల్లి కుమారస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి గాడెపల్లి రాజేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.




## ముమ్మరంగా పైప్‌లైన్ లీకేజీ మరమ్మతుపనులు



**ప్రజాపక్షం/ఏటూరునాగారం:** ఏటూరు నాగారం మండల కేంద్రంలోని క్రాస్ రోడ్ ప్రాంతంలో వాటర్ ట్యాంక్ నుండి లీకేజ్ అవుతున్న నీటిని పైపులైను మరమ్మతులను చేపట్టారు. పంచాయతీ స్పెషల్ అధికారి దామోదర స్వామి కార్యదర్శి రమాదేవి, పెట్ క్లబ్ అధ్యక్షులు అబ్దుల్ పాషా, ఆధ్వర్యంలో పైప్ లైన్ కు మరమ్మతులు నిర్వహించి ప్రెస్ క్లబ్ నుండి ఉన్న పైపులను తొలగించి వేరే మార్గం గుండా ప్రజలకు నిటి సరఫరాను చేసేందుకు పైప్లైన్ నిర్మాణం చేపట్టారు. ఈ విషయాన్ని తెలుసుకున్న గ్రామపంచాయతీ అధికారులు వెంటనే మరమ్మతులు చేపట్టారు. బుధవారం పనులు పూర్తి చేయడం జరిగిందని స్థానిక ప్రజలు వారికి కృతజ్ఞతలు తెలిపారుతెలిపారు.

## వివాహానికి హాజరైన నాయకులు



**ప్రజాపక్షం/మంగపేట:** మంగపేట మండల నర్సింహసాగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బోడ రాంబాబు విజయ దంపతుల కుమార్తె భావన వివాహానికి హాజరై ఆశీర్వదించిన మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య, జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కట్టబోయిన నర్సింహా రావు మండల ఉపాధ్యక్షులు గాదె శ్రవణ్ కుమార్, మండల సీనియర్ నాయకులు ఎర్రం గాని సురేష్, బోడ సతీష్, పాపారావ్,తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటిని కలిసిన వైస్ ఎంపీపీ సుధీర్ రెడ్డి



**ప్రజాపక్షం/స్టేషన్ ఘనపూర్:** రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని హైదరాబాదు లోని ఆయన నివాసంలో జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండల వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.

## అనుమతులు లేకుండా సభలు, సమావేశాలు నిర్వహించరాదు



**ప్రజాపక్షం/స్టేషన్ ఘనపూర్:** జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో రెవెన్యూ డివిజనల్ అధికారి, ఎన్నికల రిటర్నింగ్ అధికారి నియోజక వర్గం స్థాయి అన్ని పొలిటికల్ పార్టీ ల అధ్యక్షులు, జనరల్ సెక్రెటరీ లతో బుధవారం అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల నియమ నిబంధనలు, ఎన్నికల కోడ్ అమలు లో ఉన్నందున పాటించ వలసిన విషయాలను తెలియజేశారు. ముఖ్యంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల భవనాలు మీద ఉన్న రాజకీయ పార్టీలకు సంబంధించిన ఫ్లెక్సీలు, రాతలు తొలగించడం జరుగుతుందని తెలిపారు. తిరిగి ఎలాంటి రాజకీయ పార్టీల ప్రకటనలు వేయరాదనిముందస్తు అనుమతులు లేకుండా ఎలాంటి రాజకీయ పరమైన సమావేశాలు, సభలు నిర్వహించరాదని సూచనలు చేశారు. అదేవిధంగా రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6.00 గంటల వరకు ఎలాంటి మైక్ లు గానీ డీజేలు గానీ ప్రచార రథాలను నడపవద్దని అన్నారు. ఎంపీసీ, ఫ్లయింగ్ స్క్వాడ్, సెక్టోరియల్ ఆఫీసర్లు మొదలగు బృందాలు ఎన్నికల కోడ్ ను క్షుణ్ణంగా పరిశీలన చేస్తాయని పేర్కొన్నారు. ఎక్కడైనా ఎన్నికల కోడ్ ఉల్లంఘన జరిగినట్లు తెలిస్తే తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే ఇతరత్రా ఎన్నికల నియమ నిభందల అంశాలపై తగు సలహాలు సూచనలు జారీ చేసినారు.

## నోటి శుభ్రతతోనే ఆరోగ్య భద్రత

**ప్రజాపక్షం/తొర్రూరు:** నోటి శుభ్రతతోనే ఆరోగ్య భద్రత ఉంటుందని డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఒ డాక్టర్ గుండాల మురళీధర్ అన్నారు. బుధవారం తొర్రూరు పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ నగర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోటి ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా మురళీధర్ మాట్లాడుతూ అతిగా పండ్లు తోమడం, నాలుక మీద టంగ్ క్లీనర్‌తో శుభ్రం చేయడం ద్వారా నోటికి ఉపయోగపడే బ్యాక్టీరియాలు నశించిపోతాయన్నారు. దంతాలపై పాచి పెరగకుండా చూసుకోవాలని, ఏవైన దంత సమస్య వస్తే దంత వైద్యున్ని సంప్రదించాలని, దీనివల్ల నోరు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవచ్చునన్నారు. ప్రతి ఒక్కరు దంతాల శుభ్రత పాటించాలని, లేదంటే వ్యాధులు సంక్రమిస్తాయని, దంత వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి దంత వైద్యున్ని సంప్రదించి, పుచ్చు పళ్ళు రాకుండా నివారించుకోవాలన్నారు. నోటి శుభ్రత పాటించపోతే నోటి క్యాన్సర్ వచ్చే అవకాశం ఉంటుందన్నారు. అనంతరం విద్యార్థులకు పేస్టు, బ్రష్‌లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో వైద్యులు మిరాజ్, డాక్టర్ జ్యలిత, డాక్టర్ ప్రియాంక, హెచ్ఎం రాజసుకన్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/కొడకండ్ల:** మండల పరిధిలో జాజితండ గ్రామ పంచాయతీలో సోమవారం సాయంత్రం వచ్చిన ఈదురు గాలులకు ఇంటి పైకప్పు రేకులు ఎగిరిపోయి మూడేళ్ల చిన్నారి మాలోత్ సంగీత ఎగిరిపడి మృతి చెందింది. వాళ్ల కుటుంబానికి పరామర్శించిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి వారి కుటుంబ సభ్యులకు ఓదార్చి అధైర్యపడవద్దని బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని వారికే మనోధైర్యాన్ని కల్పించి ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజు నాయక్, వైస్ ఎంపీపీ బొడ్డ నవీన్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు ప్రవీణ్, మండల సీనియర్ నాయకులు సారా కిషోర్ గౌడ్, పాల్గొన్నారు.

## రూ. 1.50లక్షల ఎల్ఓసీ అందజేత

**ప్రజాపక్షం/శివ్వంపేట :** శివ్వంపేట మండలం వెంక్యా తాండ కు చెందిన బానోత్ ప్రకాష్ గారి చిన్న పాప గారి అత్యవసర చికిత్స నిమిత్తం Rs:1,50,000/- ( లక్ష యాభై వేల రూపాయ) ఎల్ఓసి లెటర్ ను గౌరవ నర్సాపూర్ శాసనసభ్యులు శ్రీమతి సునీతా లక్ష్మారెడ్డి గారు మరియు మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి గారు ఎంపీపీ అధ్యక్షులు కల్లూరి హరీష్ చంద్ర గౌడ్. దొంతి రెడ్డి సంతోష్ రెడ్డి వెంకట్రామిరెడ్డి పి ఎస్ ఎస్ చైర్మన్ వేణు గోపాల్ రెడ్డి. మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి లాయక్ ఎంపీటీసీలు తాజా మాజీ సర్పంచులు దొంతి గ్రామంలో అందించడం జరిగింది.



## అంగన్‌వాడీ వర్కర్స్ ,హెల్పర్స్ యూనియన్ కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం/కాజీపేటః** తెలంగాణ అంగన్‌వాడి వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ కాజీపేట మండలం నూతన కమిటీని ఎన్నుకున్నట్లు అధ్యక్షురాలుగా కె, రమాదేవి తెలిపారు. తెలంగాణ అంగన్‌వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కాజీపేట మండల అధ్యక్షురాలుగా కె, రమాదేవి, కార్యదర్శిగా ఎం. కవిత, కోశాధికారిగా పి. శారద, ఉపాధ్యక్షురాలిగా ఎం. అరుణ,టి. శ్రీదేవి, సహాయకార్యదర్శి డి. లలిత, లను ఎన్నుకున్నట్లు తెలిపారు. తెలంగాణ అంగన్‌వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కాజీపేట మండలంలోని సెక్టార్ల నూతన కమిటీలను గురువారం ఎన్నుకున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. సోమిడి సెక్టార్ ఎం కవిత, డి బాలశ్రీ, డి రఘుకుమారి, మడికొండ సెక్టార్ పి. వెంకటలక్ష్మి ,పి. శారద,కె. రాజ్యలక్ష్మి , దర్గా సెక్టార్ టి. జ్ఞాన సుందరి, ఎం అరుణ, కె రజిత,లను ఎన్నుకున్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన తహసీల్దారు రాజ్‌కుమార్



**ప్రజాపక్షం/సంగెం:** త్వరలో జరుగనున్న లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో బుధవారం మండలంలోని కుంట పల్లి, చింతలపల్లి గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను సంగెం తహసీల్దారు రాజ్‌కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు ఏర్పాటుచేయాలని, ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించడానికి బీఎల్‌ఓలు సన్నద్ధం కావాలన్నారు.

## ఎంపీ ఎన్నికల్లో గెలుపు బీఆర్ఎస్ పార్టీదే



**ప్రజాపక్షం/స్టేషన్ ఘనపూర్:** బిఆర్ఎస్ పార్టీ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య ను జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం చాగల్లు గ్రామానికి చెందిన కడియం యువసేన అభిమానులు కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ వరంగల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ కావ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని తెలిపారు. ఎంపీ అభ్యర్థి కావ్య మాట్లాడుతూ, రానున్న పార్లమెంట్ ఎన్నికలలో వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేయడం ఖాయమన్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో చేపూరి రాజేష్, బూడిద రాజు, చేపూరి రమేష్, విజయ్, ఇందు ప్రేమ్, పసునూరి సునీత, ఇందు యాదమ్మ, చేపూరి సంధ్య, కడియం యువసేన సోషల్ మీడియా ఇంచార్జ్ బాస్కుల సమ్మయ్య పాల్గొన్నారు.

## ఆస్తి పన్నులు చెల్లించి అభివృద్ధికి సహకరించండి

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు తమకున్న ఆస్తి పన్నులను పూర్తిగా చెల్లించి భూపాలపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని భూపాలపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణి సిద్ధు బుధవారం ఒక ప్రకటనలో కోరారు. మున్సిపాలిటీ పరిధిలో మొండి బకాయి దారులు ప్రభుత్వం అందించిన 90 శాతం వడ్డీ మాఫీని రాయి తిని సద్వినియోగం చేసుకొని మిగిలిన బకాయిలను మున్సిపాలిటీకి చెల్లించాలని అన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధితో పాటు మున్సిపాలిటీలో పని చేస్తున్న కార్మికులకు సిబ్బందికి నెల నెల వేతనాలు చెల్లిస్తూ, మున్సిపాలిటీలో ఇతర కార్యక్రమాలు క నిర్వహించాలంటే తప్పకుండా మున్సిపాలిటీ పరిధిలోని బకాయిదారులు వెంటనే తమ కున్న పన్నులను చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. భూపాలపల్లి మున్సిపల్ అభివృద్ధి చెందాలంటే ప్రజల భాగస్వామ్యం సహకారం ఉండాలని ఆకాంక్షించారు.



# ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న మంత్రి



**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** మెదక్ జిల్లా అల్లాదుర్గం లో వెలసిన పురాతన వెంకటేశ్వర ఆలయంలో గజస్తంభ ప్రతిష్ట మహోత్సవంలో రాష్ట్ర ఆరోగ్య, సైన్స్ టెక్నాలజీ మంత్రి దామోదర రాజనర్సింహ బుధవారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. వేద పండితులు ప్రవీణ్ శర్మ ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా జరుగుతున్న ఈ వేడుకల్లో భాగంగా యంత్ర ప్రతిష్ట, హోమం, సుదర్శన హోమం, ఆవాహిత దేవత పూజ, కార్యక్రమాల్లో మంత్రి పాల్గొన్నారు. ఆలయ అర్చకులు వేద మంత్ర ఉచ్చరణతో మంత్రి గారిని స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన స్వామివారిని వేడుకున్నారు. కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు సదానందం సోదరుని కుమార్తె ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారి కుటుంబాన్ని ఆయన పరామర్శించి వారిని ఓదార్చారు. అన్ని విధాల అండగా ఉంటానని వారికి హామీ ఇచ్చారు. ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బలరాం నూతన గృహ ప్రవేశానికి హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలకిషన్. ను పరామర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శేషారెడ్డి, యువజన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అభిలాష్ రెడ్డి, ఎంపిటిసి విట్టల్ రెడ్డి, దుర్గయ్య, నాయకులు శ్రీనివాస్, మహేష్, శ్రీశైలం, బాల్రాజ్, సంగమేశ్వర్, నాగయ్య, సాయి రెడ్డి, తదితరులు ఉన్నారు.

## జాతీయస్థాయి బేస్ బాల్ పోటీలకు ఎంపిక



**ప్రజాపక్షం/కేసముద్రం :** జాతీయస్థాయి జూనియర్స్ బేస్ బాల్ పోటీలకు కేసముద్రం మండలం కల్వల మోడల్ స్కూల్ కు చెందిన విద్యార్థినులు ఎంపికైనట్లు బేస్ బాల్ అసోసియేషన్ జిల్లా సెక్రెటరీ కల్లూరి ప్రభాకర్ రావు తెలిపారు. ఇటీవల కరీంనగర్ లో జరిగిన సెలక్షన్ ట్రైల్స్ లో అత్యంత ప్రతిభ కనబరిచిన కల్వల మోడల్ స్కూల్ విద్యార్థినులు ధరావత్ అజంత, బానోతు శ్రావణి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. వీరు ఈనెల 21 నుంచి పంజాబ్ రాష్ట్రంలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఎంపికైన క్రీడాకారులను సాఫ్ట్ బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పుప్పాల సంజీవరావు, సెక్రటరీ సమ్మెట ప్రేమ్ కుమార్, అభినందించారు.

## రాష్ట్ర ఎస్సి సెల్ కన్వీనర్‌గా అరూరి సాంబయ్య



**ప్రజాపక్షం/కాజీపేట:** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టి ఎస్సి సెల్ కన్వీనర్‌గా కాజీపేట ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అరూరి సాంబయ్యను నియమించినట్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా అరూరి సాంబయ్య మాట్లాడుతూ నాసేవలను గుర్తించి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సి సెల్ చైర్మన్, ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రీతం నాకు పదవి బాధ్యతలు అప్పగించారని, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, ఎస్సి సెల జిల్లా అధ్యక్షుడు డా,,పెరుమాళ్ల రామకృష్ణ చేతులమీదుగా నియామక పత్రం తీసుకున్నట్లు చెప్పారు. భట్టి విక్రమార్క ,మంత్రి కొండ సురేక , మంత్రి సీతక్క లకు కృతజ్ఞతలు తెలిపారు.

## చెరువులో పడి గొర్ల కాపరి మృతి



**ప్రజాపక్షం/టేక్మాల్:** గొర్రెల కాపరి ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందినసంఘటన బుధవారం మండలంలోని బొడ్మాట్ పల్లి గ్రామం లో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రామాయంపేట మండలం తునిగండ్ల గ్రామానికి చెందిన జంగంపల్లి రాములు (55) గొర్లను మేపుతూ జీవనం సాగిస్తున్నాడు. మండలంలోని ఆయాగ్రామాల్లో తిరుగుతూ గొర్లను మేపుతున్నాడు. బొడ్మట్‌పల్లి చెరువులో గొర్లకు నీళ్ల తప్పేందుకు పోయాడు. ప్రమాదవాత్తు కాలు జారి చెరువులో పడ్డాడు. కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## గ్రామాభివృద్ధికి కృషి చేయాలి



**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి:** గ్రామాభివృద్ధికి కృషి చేయాలని జీవంత్రాలపల్లి స్పెషల్ ఆఫీసర్‌కు గ్రామస్తులు బుధవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవింత్రాలపల్లి గ్రామాభివృద్ధికి కృషి చేయాలని, అలాగే ప్రతి సంవత్సరం బతుకమ్మ సంబరాలు గ్రామంలో ఉన్న మహిళలు సంతోషంగా ఆడుకునే స్థలాన్ని కొందరు కబ్జా చేస్తున్నారు. దానిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు అంటున్నారు. ఇంతకుముందున్న తహసీల్దారు నారాయణస్వామి బతుకమ్మ స్థలాన్ని కబ్జా చేసినప్పుడు అక్కడ వేసిన గుడిసెలు తొలగించి మహిళలకు బతుకమ్మ స్థలాన్ని ఏర్పాటు చేశారు. కానీ మరల అదే స్థలంలో ఎన్నికల కోడ్ పడడం వలన ఏమి చేయరనుకొని బతుకమ్మ స్థలాన్ని కబ్జా చేస్తున్నట్లు గ్రామస్తులు వాపోతున్నారు. వెంటనే సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని బతుకమ్మ స్థలాన్ని బతుకమ్మ ఆడుకునే మహిళకే ఉండాలని గ్రామస్తులు అంటున్నారు. గ్రామాభివృద్ధి కొరకు గ్రామంలో ఉన్న ప్రజలందరూ కృషి చేయాలని గ్రామ పెద్దలు అంటున్నారు.

## బిసిలకు అండగా ఉన్న కాంగ్రెస్‌కే మద్దతు తెలుపుతాం



**ప్రజాపక్షం/నెక్కొండ:** బిసిలకు అండగా ఉన్న కాంగ్రెస్ పార్టీకే మద్దతు తెలుపుతామని తెలంగాణ బిసి ఫెడరేషన్ కులాల సమితి మహబూబాబాద్ పార్లమెంట్ నియోకవర్గం కన్వీనర్ పెండ్యాల హరిప్రసాద్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ పార్లమెంట్ కన్వీనర్‌గా ప్రకటించినందుకు రాష్ట్ర అధ్యక్షులు బెల్లరపు దుర్గారావు, ప్రధాన కార్యదర్శి కీర్తి యుగంధర్‌లకు ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం 16 కార్పొరేషన్లు ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, బిసి మంత్రి పొన్నం ప్రభాకర్, ఇతర మంత్రులతో పాటు నర్సంపేట ఎంఎల్‌ఏ దొంతి మాధవరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే నూతనంగా ఏర్పాటు చేసిన కార్పొరేషన్‌లకు పాలకమండలి వేసి, బడ్జెట్‌ను కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే మా రాష్ట్ర కార్యవర్గ పెద్దల ఆదేశాల మేరకు ఫెడరేషన్ కులాల డిమాండ్లకు అనుకూలంగా ఉన్న కాంగ్రెస్ పార్టీకి రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో పూర్తి మద్దతు తెలుపుతామన్నారు.

## తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు



**ప్రజాపక్షం/నర్సంపేట:** నర్సంపేట మండలంలోని పర్శనాయక్‌తండాలో తాగునీటి ఎద్దడి నివారణకు బోర్ పనులను ప్రారంభించారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో సిడిఎఫ్ నిధుల నుంచి బోర్ మంజూరు చేసినట్లు కాంగ్రెస్ పార్టీ నర్సంపేట మండల అధ్యక్షుడు బానోత్ లక్ష్మ ణ్ నాయక్, ఎస్‌టి సెల్ అధ్యక్షుడు కొర్ర శోభన్‌బాబులు తెలిపారు. తండాలో కొన్నేళ్లుగా తాగునీటి సమస్య ఉండడంతో సమస్యను ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా పరిష్కరించిన్నట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు కొర్ర క్రాంతికుమార్, గిరిజన సంక్షేమ శాఖ మాజీ డైరెక్టర్ కొర్ర రాజన్న, మాజీ ఎంపిటిసి అజ్మీర శంకర్‌నాయక్, కొర్రసాంబయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజశేఖర్, రాహుల్, కిషన్‌నాయక్, రూప్‌సింగ్, రానీయ నాయక్, పీక నాయక్, పథన్ నాయక్, రాంజీ నాయక్, కారోబార్ వీరన్న పాల్గొన్నారు.

## ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తున్న పాఠశాలపై చర్యలు తీసుకోవాలి



**ప్రజాపక్షం/ వరంగల్ :** ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నడిపిస్తున్న వాణి విద్యానికేతన్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు నాగార్జున, లాదల్ల శతర్, యార ప్రశాంత్‌లు డిమాండ్ చేశారు. నిబంధనలకు విరూద్ధంగా నడిపిస్తున్న పాఠశాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆర్‌జేడీ కార్యాలయ సూపరింటెండెంట్ కు విద్యార్థి సంఘాల నాయకులు వినతిపత్రాన్ని అందించారు. వరంగల్‌లోని కరీమాబాద్ ఎస్ఆర్ఆర్ తోటలో వాణి విద్యానికేతన్‌లో నాల్గొవ తరగతి చదువుతున్న విద్యార్థి కీర్తన ను చితకబాదిన సంఘటనపై విచారణ జరిపించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ఆట స్థలం, ఫైర్ సేఫ్టీ, క్వాలిఫై టీచర్స్ లేరన్నారు. ఒక బ్రాంచ్‌కు పర్మిషన్ తీసుకోని మరోక బ్రాంచ్ పేరుతో అడ్మిషన్ చేసుకుంటూ ప్రభుత్వాన్ని, తల్లిదండ్రులను మోసం చేస్తున్నారన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు.

## గర్భిణి మహిళలు, బాలింతలకు తీసుకోవాల్సిన పోషకాలపై అవగాహన



**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** పోషణ పక్షంలో భాగంగా బుధవారం ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కళావతి ఆధ్వర్యంలో పస్రా అంగన్‌వాడీ సెంటర్ 5, చెక్ పోస్ట్ కాలనీ బాలింత తల్లులకు, గర్భిణీలకు, గ్రామంలోని మహిళలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా చిరుధాన్యాలు అలవాటు చేసుకోవడం వలన బిపి, షుగర్ వంటి సమస్యలకు దూరంగా ఉంటామని తెలిపారు. మన పరిసరాలలో దొరికే ఆకుకూరలు భోజనంలో వాడమని, వాటి వలన కలిగే ప్రయోజనాల గురించి వివరంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ రమ, ఏ జ్యోతి, ఆయా సౌజన్య, తల్లులు, పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా మారిన బిటి రోడ్డు.. పట్టించుకోని అధికారులు



**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి/వెంకటాపూర్:** గత వర్షాకాలం కురిసిన భారీ వర్షానికి వెంకటాపూర్ మండలంలోని బిటి రోడ్డు పక్కనే ఉన్న మొరంతో సహా వరద తాకిడికి కొట్టుకుపోయింది. దీనిని ఇప్పటి వరకు మరమ్మత్తులు చేయకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం వహిస్తూ రోడ్డు ప్రమాదాలకు కారకులవుతున్నారని ప్రయాణికులు, గ్రామ ప్రజలు వాపోతున్నారు. మండలంలోని నల్లగుంట పాలంపేట మధ్యలో దాదాపు నాలుగు కిలోమీటర్ల దూరంలో బిటి రోడ్డు ఉంటుంది. ఈ రోడ్డు నుండి రైతులు ప్రయాణికులు వెళుతూ ఉంటారు. కానీ గత సంవత్సరం భారీగా కురిసిన వర్షం వలన రోడ్డు కొట్టుకుపోయి లోతైన గుంతలు ఏర్పడడానికి ఈ రోడ్డుపై ప్రయాణికులు రైతులు నడవాలంటేనే భయం భయంగా ఉందని గ్రామస్తులు వాపోతున్నారు. తక్షణమే బిటి రోడ్డుకు మరమ్మత్తులు చేయాలని గ్రామస్తులు, రైతులు కోరుతున్నారు.

## టిఎస్‌డబ్ల్యూఆర్ఎస్, టిటిడబ్ల్యూఆర్ఎస్ బ్యాక్‌లాగ్ ఖాళీలకు ఆహ్వానం



**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి:** టిఎస్‌డబ్ల్యూఆర్ఎస్, టిటిడబ్ల్యూఆర్ఎస్‌లో 6, 7, 8, 9వ తరగతులలో ఉన్న బ్యాక్ లాగ్ ఖాళీల సీట్లను భర్తీ చేయుటకు 2024...25 విద్యా సంవత్సరం కొరకు దరఖాస్తు చేసుకోవాలని ములుగు డిసిఓ యాదగిరి ములుగు బాలికల ప్రిన్సిపాల్ శారద, ఏటూరునాగారం ప్రిన్సిపాల్ అంకయ్యలు తెలిపారు. అర్హులైన విద్యార్థులందరూ దరఖాస్తు చేసుకోవాలని, చివరి తేదీ ఈ నెల 23న ఉందని తెలిపారు. ఏప్రిల్ 21న పరీక్ష ఉంటుందని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఆన్‌లైన్ కొరకు www.tswreis.ac.in సంప్రదించాలని తెలిపారు.

## పాత రూ.100 నోటు చెల్లదంటా సోషల్ మీడియాలో ప్రచారం




**ప్రజాపక్షం/నెక్కొండ:** పాత రూ.100 నోటు చెల్లదంటు సోషల్ మీడియా వేదికగా ప్రచారం చక్కర్లు కొడుతుండడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయంపై ఎస్‌బిఐ అధికారులను సంప్రదించగా మాకు ఎలాంటి ఆదేశాలు రాలేదని పాత వద రూపాయల నోటు యధావిధిగా చెల్లుతుందని వారు చెబుతున్నారు. ఇంతకి పాత రూ.100 నోటు చెల్లుతుందా, లేదా అనేది లీడ్ బ్యాంక్ అధికారులు పత్రికాల ద్వారా ప్రజలకు అందిస్తే నమ్ముతారనే పలు వర్గాలు అభిప్రాయపడుతున్నారు.

## మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత



**ప్రజాపక్షం/ నర్సంపేట :** నర్సంపేట పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శి కల్వచర్ల రామాంజనేయులు తల్లి ఇటీవల మృతిచెందారు. బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షుడు శీలం రాంబాబు మృతురాలి కుటుంబానికి క్వింటా బియ్యం అందించారు. ఈకార్యక్రమంలో నాయకులు కొంపెల్లి రాజు, కూనమల్ల పృధ్వీరాజ్, కందగట్ల నాగరాజు, గూడూరు సందీప్, ఠాకూర్ విజయ్‌సింగ్, కందికొండ శ్రీను, చిలువేరు అన్వేష్, కందికొండ ప్రభాకర్, నరేష్ పాల్గొన్నారు.

## మృతిచెందిన మన్నె వెంకటేష్ కుటుంబాన్ని ఆదుకోవాలి



**ప్రజాపక్షం/గజ్వేల్ :** వడగండ్ల వర్షంతో పంటలను నష్టపోయిన రైతులు, చెట్టు విరిగి మృతి చెందిన మన్నె వెంకటేష్ కుటుంబాన్ని ప్రభుత్వం అదుకొవాలని డిమాండ్ చేస్తూ ఆత్మకమిటి గజ్వేల్ డివిజన్ మెనేజర్ మౌనిక కు డిబిఎఫ్ ఆద్వర్యంలో వినతి పత్రం అందజేశారు. గజ్వేల్ డివిజన్ పరిధిలో వడగండ్ల వర్షంతో మొక్కజొన్న, టమాట, కూరగాయల తొటలు ద్వసమయ్యాయని, ఇళ్ళు కూలిపోయిన కుటుంబాలకు నష్టపరిహారం అందించాలని తెలిపారు. అలాగే ఇళ్ళు లేని పేదలకు తక్షణ సౌకర్యంగా కమిటి హల్స్, మహిళ భవన్, రైతు వేధికలను ఇవ్వాలని చెప్పారు. పంట నష్టపొయున రైతులకు ఎకరాకు రూ 10 వేలు ఇవ్వాలని వివరించారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు తప్పనిసరి



**ప్రజాపక్షం/కొడిపల్లి:** మండలంలోని వెల్మకన్న గ్రామం వసూరం తండాల్లోని పశువుల కు గాలికుంటు వ్యాధి నివారణకు జాతీయ పశువ్యాధులనివరణ లో భాగంగా టీకాలు ఇస్తున్నట్లు కౌడిపల్లి పశువైద్యాధికారి రాజు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా ఇంచార్జి పశువైద్యాధికారి డాక్టర్ వెంకటయ్య ఆకస్మిక తనిఖీ చేసి వ్యాక్సిన్, రిజిస్టర్ లు పరిశీలించారు. వ్యాధి లక్షణాలు అధిక జ్వరం తో నీరసించి నోరు, గిట్టల మధ్య బొబ్బలు ఏర్పడి నోట్లో పొక్కులు పుండ్లు అయి ఆహారం తీసుకోకుండా నోటి నుండి చొంగ కారుస్తూ ఉంటాయి. పాల దిగుబడి తగ్గి రైతులు నష్టపోతారని అన్నారు. కావున రైతులు గాలి కుంటు వ్యాధి నివారణకు టీకాలు తప్పనిసరి తమ పశువులకు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌడిపల్లి పశువైద్యదికారి రాజు, జెవివో కృష్ణ కుమార్,ఎల్ యెస్ ఎ వీరారెడ్డి, వెటర్నరీ అసిస్టెంట్ చెన్నయ్య,ఓ యస్ యాదయ్య పాల్గొన్నారు.

## గ్రంథాలయం భవనం నిర్మాణానికి స్థలం పరిశీలించిన జిల్లా అధికారులు



**ప్రజాపక్షం/రేగోడు:** రేగోడు లో గ్రంథాలయానికి కేటాయించిన గ్రామ కంఠం భూమిని పరిశీలించిన తహాసిల్దార్ గ్రంథాలయ అధికారులు గ్రంథాలయ భవనం నిర్మాణానికి రూపాయలు 50 లక్షలు మంజూరు వచ్చాయి. 240 ఫీట్ల స్థలంలో భవనం నిర్మాణం వారం రోజుల్లో ప్రారంభిస్తామని గ్రంథాలయ మెదక్ జిల్లా కార్యదర్శి వంశీకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహాసిల్దార్ బాల లక్ష్మి, లైబ్రేరియన్ లు నరేందర్ రెడ్డి, శంకర్, యాదగిరి, సుజాత తదితరులు ఉన్నారు.

# 100 రోజుల కాంగ్రెస్ పాలనతో నైరాశ్యంలో రైతులు



**ప్రజాపక్షం/జహీరాబాద్:** 100 రోజుల కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల వారికి మొండిచెయ్యి చూపడం జరిగిందని, ఏదో అద్భుతం చేస్తారని ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇస్తే ఇప్పటికే వంద రోజుల్లోనే పాలనలో విఫలం అయ్యారని, రైతు భరోసా కింద ఎకరానికి 15 వెయ్యిలు ఇస్తామని ఇప్పటివరకు అమలు చేయలేదని, రైతులకు అధికారంలో వచ్చిన వెంటనే గత డిసెంబర్ 9 నా 2 లక్షల రూపాయలు బేషరతుగా మాఫీ చేసి అవసరమైన రైతులు 2 లక్షలు రుణాలు పొందవచ్చని, రుణాలు అవసరం లేని రైతులు తమ పట్టా బుక్కు ఇంటికి తీసుకోవచ్చని హామీ ఇచ్చి ఇప్పటి వరకు అమలు చేయలేదని, వంద రోజుల పాలనలోనే ప్రజలకు అబద్ధాలు చెప్పి వంచించారని మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన జహీరాబాద్ బీఆర్ ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ మండిపడ్డారు. బుధవారం నాడు సంగరెడ్డి జిల్లా శాసనసభ పరిధి న్యాల్కల్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం ఎస్ ఎస్ఎస్వీలో ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిలుగా శాసనసభ సభ్యులు కోనింటీ మాణిక్ రావు, జహీరాబాద్ బి అర్ ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ హాజరయ్యారు. వారికి మండల మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్, న్యాల్కల్ జడ్పిటిసి స్వప్న భాస్కర్ బృందం గజమాలతో ఘణంగా ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మణిక్ రావు మండల పార్టీ ముఖ్య నాయకులకు ఎంపీ అభ్యర్థిని ఈ సందర్భంగా పరిచయం చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు రవీందర్, జెడ్పీటీసీ స్వప్న భాస్కర్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు నర్సింహ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మటంశెట్టీ రాజ్ కుమార్, సీనియర్ నాయకులు వీరా రెడ్డి, రాజుపటేల్, మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు,సొసైటీల చైర్మన్ లు డైరెక్టర్ లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌పి ఎదుట లొంగిపోయిన మావోయిస్టు సభ్యురాలు ఇమాంబీ(జ్యోతక్క)



**ప్రజాపక్షం/ఖానాపూర్:** ప్రభుత్వ సరెండర్ కమ్ రిహాబిలిటేషన్ పాలసీలో భాగంగా సిపిఐ(మావోయిస్టు) పార్టీ సభ్యురాలు ఖానాపూర్ మండలం బుధరావుపేట గ్రామానికి చెందిన షేక్ ఇమాంబీ(సీతక్క) మనుబోతు లగడ్డకు చెందిన ఆమె మహబూబాబాద్ ఎస్‌పి సుధీర్ రాంనాథ్ కేకన్ ఎదుట బుధవారం లొంగిపోయారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ మావోయిస్టు పార్టీలో మరో సీనియర్ నాయకురాలు అనారోగ్యంతో బాధపడుతున్నారని,దశాబ్దాలుగా పార్టీలో కొనసాగుతున్న జ్యోతక్క ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందినవారు, దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీలో టైలరింగ్ టీమ్‌లో సభ్యురాలిగా ఉన్న షేక్ ఇమాంబి అలియాస్ రాధక్క అలియాస్ జ్యోతక్క, అలియాస్ సాంబలక్ష్మి తో చెలమణి అవుతుందని తెలిపారు. 30 ఏళ్ల క్రితం అడవి బాట పట్టిన జ్యోతక్క పార్టీ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొనేవారు. ప్రస్తుతం ఆమెను ఆరోగ్య సమస్యలు వెంటాడుతున్నందున ఆమె జన జీవన స్రవంతిలో కలిసేందుకు నిర్ణయించుకున్నట్లు, తీవ్రమైన అనారోగ్యంతో ఉన్న జ్యోతక్క ఇమాంబి దండకారణ్య అటవీ ప్రాంతం నుండి స్వస్థలానికి రావాలని భావిస్తున్నట్లు వెల్లడించారు.

# వడగండ్ల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



**ప్రజాపక్షం/నిజాంపేట్:** అకాల వర్షాలకు నష్టపోయిన రైతు కుటుంబాలను ఆదుకొని పంట నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఎకరానికి ఇరవై వేల రూపాయల నష్టపరిహారం అందించాలని నిజాంపేట మండల కేంద్రంలోని స్థానిక తాహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ సురేష్ కుమార్ కు మండల బిఆర్ఎస్ నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ సిద్ధిరాములు, ఎంపీటీసీల పురం అధ్యక్షుడు బాల్ రెడ్డి లు మాట్లాడుతూ అకాల వర్షానికి నష్టపోయిన రైతు కుటుంబాలను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నామన్నారు. బిఆర్ఎస్ పార్టీ హయాంలో రైతుల కుటుంబాలకు అండగా నిలిచామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 100 రోజుల్లో రైతు రుణమాఫీ చేస్తామని చెప్పి నేటికీ అమలు చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు 24 గంటలు కరెంట్ అందించిందని కాంగ్రెస్ పాలనలో రైతులకు 15 గంటల కరెంటు ఇస్తూ రైతులను నట్టేట ముంచుతుందన్నారు. రానున్న రోజుల్లో రైతుల పక్షాన నిలబడుతూ రైతుల గొంతుగా బీఆర్ఎస్ పార్టీ పనిచేస్తుందన్నారు. అనంతరం భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో పంట నష్టపోయిన ఎక్స్‌గ్రేషియా మంజూరు చేయాలని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ గంగాధర్ గౌడ్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, ఎంపీటీసీ బాల్రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు బీజ్జా సంపత్, అబ్దుల్ అజీజ్, రెడ్డి శెట్టి రవీందర్, పత్తి నాయక్, నరేందర్, నాయిని మహేష్, లక్ష్మణ్, సుధాకర్, బాజరాములు, భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పన్యాల వెంకటరెడ్డి, మెదక్ జోనల్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, కార్యదర్శి అనిల్ కుమార్, మండల అధ్యక్షుడు శనగపల్లి రాజ్యం, కన్నపురం బాగుల్ గౌడ్ రత్న గారిరాజేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపి ఎన్నికల్లో బిఆర్‌ఎస్ అభ్యర్థిని గెలిపించుకుందాం



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** నగరంలోని 32 వ డివిజన్ లో కార్పొరేటర్ పల్లం పద్మరవి ఆధ్వర్యంలో డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా వరంగల్ తూర్పు బిఆర్ ఎస్ పార్టీ ఇంచార్జి, తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్, మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ముఖ్య అతిథిగా హాజరైనారు. అనంతరం ఆయన మాట్లాడుతు మనం అందరం కలిసి సమిష్టిగా కలిసి పని చేసి బిఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలుపుంచుకుందామన్నారు. అంతే కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన దొంగ హామీలను అమలు చేయకుండా ప్రజలకు చేస్తున్న మోసలను ప్రజలోకి లోతుగా తీసుకుపోయి కాంగ్రెస్ ప్రభుత్వ వైపాల్యలను ఎండగడుతాం అని,100 రోజుల్లో 6 గ్యారంటీలను హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి అవి అమలు చేయకుండా మళ్ళీ కొత్త డ్రామా కు తెర లేపుతున్నారని పేర్కొన్నారు. ఇక నుండి ఏ కార్యకర్తకు ఎం ఆపద వచ్చినా నేరుగా నా దృష్టికి తీసుకురండి నేను ఎప్పటికి మీతోనే మీలోనే ఉంటా అని నరేందర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో డివిజన్ కార్పొరేటర్ పల్లం పద్మ రవి, డివిజన్ అధ్యక్షుడు పోగాకు సందీప్, మాజీ కూడా డైరెక్టర్ మోడెం ప్రవీణ్, పరదేశి రాజేష్, బత్తులకుమార్, బిక్షపతి, శోభన్, కొండా రాజు, దస్తగిరి, శ్యామ్, ఊరుగొండ శంకర్, పత్తిపాక రాజేందర్, సూరి, పద్మ, కళావతి, నాగమణి, విజయ, అనూష, సంపత్, రమేష్, ప్రసాద్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీబగలాముఖి శక్తి పీఠాన్ని దర్శించుకున్న ఎంపీ బీబీపాటిల్..



**ప్రజాపక్షం/శివ్వంపేట :** శ్రీ భగలాముఖి శక్తి పీఠం అమ్మవారి యొక్క ఆలయ విశేషాలు తెలుసుకొని ఎంతోమంది ప్రముఖులు రోజువారీగా వందలాది మంది భక్తులు అమ్మవారి దర్శనం రావడం జరుగుతుంది శ్రీ భగలాముఖి అమ్మవారి యొక్క విశిష్ట తెలుసుకున్న జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు ప్రస్తుత బిజెపి కాంటెస్ట్ ఎంపీ అభ్యర్థి బీబీపాటిల్ వారి కుటుంబ సభ్యులు అమ్మవారి దర్శనార్థం రాగ ఆలయ ఫౌండర్ చైర్మన్ బ్రహ్మశ్రీ శాస్త్ర వెంకటేశ్వర శర్మ వారి కుటుంబ సభ్యులకు అమ్మవారి సన్నిధిలో వేద మంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు శ్రీ భగలాముఖి అమ్మవారి యొక్క విశేషాలను తెలియజేశారు పూజ అనంతరం తీర్థప్రసాదాలు అందజేసి అమ్మవారి యొక్క శాలువాలంతో ఘనంగా వారి కుటుంబ సభ్యలను సన్మానించారు ఈ సందర్భంగా ఎంపీ బీబీపాటీల్ మాట్లాడుతూ శ్రీ భగలాముఖి అమ్మవారి యొక్క మహత్యం తెలుసుకొని శివంపేటలో కొలువైన అమ్మవారి దర్శించుకోవాలని తమ కుటుంబ సభ్యులతో అమ్మవారిని దర్శించుకోవడం జరిగిందని అమ్మవారి ఆశీస్సులతో వచ్చే జహీరాబాద్ ఎంపీ ఎన్నికల్లో తాను అత్యధిక మెజార్టీతో గెలవడం జరుగుతుందని శ్రీ భగలాముఖి అమ్మవారు ఆశీస్సులు ఉండాలని వేడుకోవడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ మాజీ జిల్లా జెడ్పి చైర్ పర్సన్ రాజమణి మురళి యాదవ్ శివంపేట మాజీ సర్పంచ్ సీనియర్ నాయకులు పబ్బ రమేష్ గుప్తా శివంపేట బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పెద్ద పులి రవి నర్సాపూర్ మండల పరిషత్ మాజీ అధ్యక్షులు రమణారావు ఆంజనేయులుగౌడ్ అశోక్ సదుల్లా వినోద్ శ్యామ్ బిక్షపతి పాంబండ నరసింహులు గౌడ్ ఆలయ అర్చకులు భారద్వాజు తదితరులు పాల్గొన్నారు నూతనంగా శివంపేట బిజెపి మండల పార్టీ అధ్యక్షుడుగా ఎన్నికైన పెద్దపులి రవిని ఎంపీ బీబీ పాటీల్ శాలువాతో ఘనంగా సన్మానించారు.

## బాధిత కుటుంబానికి చేయూత



**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** గ్రేటర్ వరంగల్ 1వ డివిజన్ పలివేల్పులలో నిరుపేద కుటుంబానికి చెందిన పసునూరి దేవేందర్ గత ఏడాదిగా కిడ్నీ నొప్పితో బాధపడుతూ ఇటీవల క్రితం జీవితంపై విరక్తి చెందిన ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకొని మృతిచెందాడు. బుధవారం మృతుని కుటుంబాన్ని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి తన వంతు సాయంగా 50 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు అందచేశారు. ఈ కార్యక్రమంలో సల్ల భూపాల్, దేవరకొండ శంకర్, ఎండీ ఖాదర్‌బాబా, అలువాల రంజీత్, చిర్ర శ్రవణ్, అల్వాల రాజకొమురయ్య, దేవరకొండ ఆకాష్, పవేందర్, మధు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గ్రామ అధ్యక్షునిగా మేరుగు సంతోష్



**ప్రజాపక్షం/రాయపర్తి :** పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, నియోజక వర్గ కాంగ్రెస్ ఇంచార్జీ హనుమాండ్ల జాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని గట్టికల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా మేరుగు సంతోష్‌ను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోతు హమ్యానాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఈదులకంటి రవిందర్ రెడ్డి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, నియోజక వర్గ కాంగ్రెస్ ఇంచార్జీ హనుమాండ్ల జాన్సీ రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కొరకు కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో పుల్లూరి వెంకన్న, వెంకట్రాజం,రామ్మూర్తి, వెంకన్న, లక్ష్మ ణ్, బిక్షపతి, సత్యనారాయణ,రాము, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం అందజేత



**ప్రజాపక్షం/రాయపర్తి :** పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, నియోజక వర్గ కాంగ్రెస్ ఇంచార్జీ హనుమాండ్ల జాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని మైలారం గ్రామానికి చెందిన నారోజు ఉపేంద్రాచారి ఇటీవల గుండె పోటుతో మరణించగా వారి కుటుంబానికి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు గబ్బెట బాబు 50 కిలోల బియ్యం అందజేసి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు ఉల్లెంగుల యాదగిరి, బీరం వెంకట్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు ఐరెడ్డి ఎల్లారెడ్డి,, నాయకులు ఉల్లెంగుల నర్సయ్య, ఉపాధ్యక్షులు చెదుపాక యాకయ్య,యూత్ అధ్యక్షులు సంపత్ కుమార్, ప్రధాన కార్యదర్శి కోలా యాకయ్య, చిర్ర సామెల్, చిర్ర యాకయ్య, గాడిపెల్లి ఎల్లయ్య, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తిలో సీఆర్పీఎఫ్ ఫోర్స్‌తో ఫ్లాగ్ మార్చ్



**ప్రజాపక్షం/పాలకుర్తి:** రానున్న పార్లమెంట్ ఎన్నికలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలని అన్ని రకాల చర్యలు చేపడుతున్నామని అందులో భాగంగానే మండల కేంద్రంలో సీఆర్పీఎఫ్ ఫోర్స్, సర్కిల్ సిబ్బందితో ఫ్లాగ్ మార్చ్ చేపట్టడం జరిగిందని వర్ధన్నపేట ఏసీపీ నర్సయ్య తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో సీఆర్పీఎఫ్ ఫోర్స్‌తో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎన్నికలలో ఎటువంటి భయాందోళనకు గురికాకుండా ఎన్నికలలో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ మహేందర్‌రెడ్డి, పాలకుర్తి, కొడకండ్ల ఎస్ఐలు సాయి ప్రసన్న కుమార్, శ్రవణ్‌కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** విద్యుత్ షాక్‌తో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని వెల్ది గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వెల్ది గ్రామానికి చెందిన బర్మ రవి (51) అశ్వరావుపల్లి 33/11 కేవీ సబ్ స్టేషన్‌లో ఆపరేటర్‌గా ఆర్టిజన్ కింద విధులు నిర్వహిస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఇదే క్రమంలో బుధవారం సాయంత్రం వెల్ది గ్రామంలోని బీసీ కాలనీలో ఎల్‌టీ లైన్ మరమ్మత్తు చేయడం కోసం సబ్‌స్టేషన్ నుండి ఎలాంటి ఎల్సీ తీసుకోకుండా ఎల్టీ లైన్ మరమ్మత్తు చేస్తున్న సమయంలో ఒక్కసారిగా విద్యుత్ సరఫరా కావడంతో అతను విద్యుత్ షాక్‌కు గురై కిందపడిపోగా స్థానికులు గమనించి 108 వాహనంలో జనగామ ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో అతను మృతిచెందాడు. మృతున్ని పోస్టుమార్టం నిమిత్తం కుటుంబ సభ్యులు జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదుచేసినట్లు తెలిసింది. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. అందరితో కలుపుగోలుగా ఉంటూ తిరిగే బర్మ రవి మరణించారన్న వార్త తెలియడంతో గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.

## ఓటుహక్కు సామాజిక బాధ్యత తహసీల్దార్



**ప్రజాపక్షం/తరిగొప్పుల:** ఓటువేయడం వయోజనుల సామాజిక బాధ్యత అని, ఓట్ల ద్వారా సమర్థులైన పాలకులను ఎన్నుకునే హక్కు రాజ్యాంగం కల్పించిందని తరిగొప్పుల తహశీల్దార్ కిష్టయ్య అన్నారు. బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు కళాజాతను నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ సూచన మేరకు వయోజనులందరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని మండలంలో అధిక శాతం పోలింగ్ జరిగేలా సహకరించాలన్నారు. అలాగే గ్రామగ్రామాన తిరుగుతూ ప్రజలకు ఓటు హక్కు పట్ల అవగాహన కల్పిస్తున్న సాంస్కృతిక సారథి కళాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రవీందర్, టీం లీడర్ తిప్పర్తి శ్రీనివాసులు, కళాకారులు గద్దర్ సాంబయ్య, గడిపె బాలయ్య, బావండ్లపల్లి చిరంజీవి, ముక్కెర సంపత్‌కుమార్, విజయ, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నరేందర్ రెడ్డిని కలిసిన అఖిల పక్షాల నాయకులు



**ప్రజాపక్షం/కేసముద్రం :** ఇటీవలే ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డిని హైదరాబాదులోని తన నివాసంలో ఈ సందర్భంగా కేంద్రానికి చెందిన ఇతర పక్షాల నాయకులు పలు అభివృద్ధి పనులను గూర్చి ప్రభుత్వం దృష్టికి వెళ్లి అభివృద్ధికి పాటుపడాలని వారు కోరినట్లుగా ప్రకటన చేశారు. తొర్రూర్ కు మార్చబడినటువంటి తీసుకువచ్చేలా చూడాలని బస్టాండు ఆధునికరణ కలవల అమలాపురాలలో పిఏస్సీలను గూర్చి లిఫ్ట్ ఇరిగేషన్ పనులలో ఉప్పరపల్లి అభివృద్ధిని చెరువుల ఆధునీకరణ హాస్టల్ భవన నిర్మాణం నూతన సబ్ స్టేషన్ మంజూరు ని గూర్చి డబల్ రోడ్డును గూర్చి అగ్నిమాపక కేంద్రం సెంట్రల్ లైటింగ్ గురించి చిల్డ్రన్ పార్క్ అంబేద్కర్ భవన నిర్మాణం ఆలయాల అభివృద్ధి ఆసియా ఖండంలోనే అతిపెద్ద మార్కెట్ అయినటువంటి కేసముద్రం మార్కెట్ ను మోడల్ మార్కెట్ గా డిసిసి బ్యాంకు నిర్మాణం చేపట్టాలని వారు కోరినట్లుగా తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో సి.పి.ఐ నాయకులు చప్పరి శేఖర్ బిజెపి నాయకులు బదిలీ నరసింహారెడ్డి, సిపిఎం నాయకులు పాపారావు, టిఆర్ఎస్ నాయకులు మల్యాల శివకుమార్, వీరు నాయకులు ఉన్నారు.

## గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

**ప్రజాపక్షం/మనోహరాబాద్:** కూచారం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. మనోహరాబాద్ మండల్ కూచారం గ్రామంలోని రైతు వేదికలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో వివిఎస్ టి పరిశ్రమ సహకారంతో బుధవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రెడ్ క్రాస్ చైర్మన్ అజయ్ మిశ్రా, సీఈఓ మదన్ మోహన్ రావు లు పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఉచిత వైద్య శిబిరానికి గ్రామస్తులకి పెద్ద సంఖ్యలో హాజరై వారి ఆరోగ్య పరిస్థితిని పరీక్షించుకొని,వాటికి అవసరమైన మందులను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సింగం శ్రీనివాసరావు, జిల్లా స్టేట్ ఎంసీ నెంబర్ గోపికృష్ణ, రాజశేఖర్, స్వర్ణలత, సుభాష్ చంద్రబోస్, మాజీ ఎంపీటీసీ లక్ష్మి నరసింహ గౌడ్, నాయకులు ఉదయ్ రంజన్ గౌడ్, కిరణ్, గ్రామపంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్, నరేష్, వైద్యులు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## కాళ్ళేశ్వర దేవస్థానం చైర్మన్ వెంకటరమణకి ఇవ్వాలి

**ప్రజాపక్షం/మల్హర్ :** మహదేవపూర్ మండలానికి చెందిన భాస్కర వెంకటరమణకి కాళేశ్వర దేవస్థానం చైర్మన్ గా అవకాశం కల్పించాలని జాతీయ బీసీ సంఘం జిల్లా ఇంచార్జి విజయగిరి సమ్మయ్య కోరారు. బుధవారం కొయ్యూర్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశం లో అయన మాట్లాడారు. వెంకట రమణ నిత్యం కాంగ్రెస్ పార్టీకి సేవ చేస్తున్నారు. యూత్ పరంగా రమణ యువజన కాంగ్రెస్ ఎన్ఎస్ఐ లో చురుకైన పాత్ర పోషించారు. యువతను అందరిని కలుపుకొని పోయారు. పార్టీ ఆదేశాల ప్రకారము కాంగ్రెస్ పార్టీకి అంకితభావంతో పనిచేస్తున్నారు. పార్టీకి నిజాయితీగల కార్యకర్తగా పని చేస్తున్నారు. బడుగు బలహీన వర్గాల చెందిన వెంకటరమణ గారికి చైర్మన్ ఇవ్వాలని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## మంత్రి శ్రీధర్ బాబుకు క్షీరాభిషేకం



**ప్రజాపక్షం/మల్హర్ :** జయశంకర్ జిల్లా మల్హర్ మండలంలోని అయిత ప్రకాష్ రెడ్డి పార్టీ అభివృద్ధి కోసం ఎనలేని కృషిచేసి పార్టీని బలోపేతం చేయడంలో ఆయన పాత్ర అమోఘమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. సౌమ్యులుగా, గుణవంతునిగా, ఆదర్శప్రాయులుగా, అదరిని బెదరిని నాయకుడిగా, కాంగ్రెస్ పార్టీకి నమ్మిన బంటుగా, కాంగ్రెస్ పార్టీలో అర మరకలు లేని వ్యక్తిగా, మంచికి మారు పేరు గడించి దుద్దిళ్ల వంశం అడుగుజాడల్లో నడిచి ఈరోజు రాష్ట్రంలో ఒక మంచి పేరు గడించిన ఐత ప్రకాష్ రెడ్డి ఎందరికో ఆదర్శమని రెడ్డి గాండ్ల సంఘము ఆధ్వర్యంలో వాళ్లెంకుంట గ్రామ వాస్తవ్యులు ఐత ప్రకాశ్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చేర్మెన్ గా తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నియమించిన సందర్భంగా దుద్దిళ్ల శ్రీదర్ బాబు కి బుధవారం రోజున క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి గాండ్ల సంగం అధ్యక్షుడు బొమ్మ తిరుపతి రెడ్డి, ఉపాధ్యక్షుడు కుంభం బాపు రెడ్డి, ప్రధాన కార్యదర్శి సంతోషం శ్రీనివాస్, కోశాధికారి ఐత స్వామి రెడ్డి,గౌరవ అధ్యక్షులు ఐత రాఘవ రెడ్డి, మరియు సంగం సభ్యులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణ పౌరులందరి బాధ్యత



ప్రజాపక్షం/కొండపాకః శాంతియుత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడానికి పౌరులు, రాజకీయ నాయకులు అందరూ పోలీసులకు సహకరించాలని సిద్ధిపేట త్రీ టౌన్ పోలీసు స్టేషన్ సిఐ సిహెచ్ విద్యాసాగర్ అన్నారు.ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జూన్ 4వ తేది వరకు ఎన్నికల నియమావళి అమలులో ఉందన్ని, అప్పటివరకు ప్రభుత్వ కార్యాలయాల ఎదుట ఎలాంటి ధర్నాలు నిరసనలు తెలుపకూడదని పేర్కొన్నారు.సెక్షన్ 144, 188 అమల్లో ఉంటుందని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు చేపడతామన్నారు. 24గంటల లోపు సంబంధిత పత్రాలు చూపించి తిరిగి స్వాధీనం చేసుకోవచ్చని సృష్టం చేశారు.పెళ్లిళ్లు, గృహప్రవేశాలకు నిర్వహించుకునే సామన్య ప్రజలు నగదు తరలింపులో జాగ్రత్తలు వహించాలన్నారు.శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు, రాజకీయ పార్టీల నాయకులు, సహకరించాలన్నారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్ష ఎన్నికకు నామినేషన్ దాఖలు



ప్రజాపక్షం/జహీరాబాద్: 2024 25 సంవత్సరానికిగాను స్థానిక జహీరాబాద్ కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికల్లో భాగంగా బుధవారం నాడు బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి గోపాల్ అడ్వకేట్, ఉపాధ్యక్షుడిగా మనెన్న పాటిల్, సెక్రెటరీగా గోపాలకృష్ణ, ట్రెజరర్ గా ముదిరాజ్ గోపాల్, జాయింట్ సెక్రెటరీగా సోమశేఖర్, లైబ్రేరియన్ గా కార్తీక్ గౌడ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ అనూష మరియు బుజ్జమ్మ న్యాయవాదులు నామినేషన్ వేయడం జరిగింది. ఈ ఎన్నికలకు ఎలక్షన్ ఆఫీసర్ లుగా చంద్రశేఖర్ పాటిల్, అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్ గా బి విజయ్ కుమార్ వ్యవహరిస్తున్నారు. గతేడాది జరిగిన ఎన్నికల్లో జహీరాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సీనియర్ న్యాయవాది దత్తాత్రేయ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా మనెన్న పాటిల్ ఎన్నికై ఈ ఎన్నికలు జరిగి ఫలితాలు వచ్చే వరకు పదవులలో కొనసాగుతారు. ఈ ఎన్నికలు కూడా హోరాహోరీగా జరిగే అవకాశం ఉంది.

## పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ఏర్పాట్లు చేయాలి



ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధిః పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ఏర్పాట్లు చేయాలని, మల్టీ జోన్ 2 ఇన్స్పెక్టర్ ఆఫ్ జనరల్ పోలీస్ సుదీర్ బాబు ఆదేశించారు. బుదవారం రోజున సంగారెడ్డి జిల్లా పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా సంగారెడ్డి జిల్లా కర్ణాటక ,మహారాష్ట్ర సరిహద్దులో ఉన్నది కాబట్టి అక్రమ మద్యం ,అక్రమ నగదు, రవాణా లేకుండా సరిహద్దుల్లో గట్టి భద్రత చెక్ పోస్టులను ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈ మీడియా సమావేశంలో మల్టీజోన్,2 ఇన్స్పెక్టర్ ఆఫ్ జనరల్ పోలీస్ సుదీర్‌బాబు సంగారెడ్డి జిల్లా ఎస్పీ సి.హెచ్ రూపేష్ పోలీస్‌పాల్గొన్నారు.

## నిర్మలా జగ్గారెడ్డిని సన్మానించిన నర్సరీ నిర్వాహకులు



ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధిః కాంగ్రెస్ పార్టీ అద్యక్షురాలు తూర్పు నిర్మలా జగ్గారెడ్డిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పారిశ్రామిక మౌళిక సదుపాయాల సంస్థ చైర్ పర్సన్‌గా నియమించినందుకు పెద్దపూర్ ప్యారడైస్ నర్సరీ నిర్వాహకులు ఎండి అసీప్ అలీతో సహా వివిధ నర్సరీ యాజమానులు సన్మానించారు. మంగళవారం సదాశివపేటలో ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. రానున్న రోజులలో నిర్మలా జగ్గారెడ్డి మరెన్నో ఉన్నత స్థాయి పదవులు చేపట్టాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్యారడేష్ నర్సరీ నిర్వాహకుడు ఎండి ఆసీప్ అలీతో పాటు మల్లేష్, సందీప్, బాలరాజ్ ,నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ కోడ్ నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలి



ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి : పార్లమెంట్ ఎన్నికలను పురష్కరించుకొని మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నిబంధనల్ని ఖచ్చితంగా అమలు పర్చాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో పార్లమెంట్ ఎన్నికల మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌పైఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి, వీఎస్‌టి టీమ్‌ల నిర్వాహన తీరును కలెక్టర్ సమీక్షించారు. ముందుగా ఎన్నికల విధులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ నిర్వయించి అధికారులకు అవగాహన కల్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మోడల్ కోడ్‌పై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నారు. . ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్, రెవెన్యూ అదనపు కలెక్రట్ రోహిత్‌సింగ్, జనగామ, స్టేషన్ ఘనపూర్ ఆర్‌డిఓలు కొమరయ్య, వెంకన్న, జడ్‌పి సీఈఓ అనిల్‌కుమార్, కలెక్టరేట్ ఎఓ రవీందర్, ఎలక్షన్ పర్యవేక్షకులు శ్రీనివాసరావు, ఈడి ఎం దుర్గారావు పాల్గొన్నారు.

**మీడియా సెంటర్ ప్రారంభం**

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా కలెక్టరేట్‌లో మీడియా సెంటర్‌ను ప్రారంభించారు. మీడియా సెంటర్‌తోపాటు సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీని అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్‌తో కలిసి ప్రారంభించిన ఆయన మీడియా కోసం అందుబాటులో ఉన్న సదుపాయాలు సౌకర్యాలను సదుపాయాలను వివరించారు. ఎన్నికల సమాచారాన్ని పూర్తిగా మీడియా సెంటర్ ద్వారా వివరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసంబందాల శాఖ జిల్లా ఇంఛార్జీ అధికారి బండి పల్లవి, అడిషనల్ పౌరసంబంధాల అధికారి కె శ్రీనివాస్‌తోఎంసిఎంసి బృంద సభ్యులు పాల్గొన్నారు.

**చిటకోడూరు రిజర్వాయర్‌ను పరిశీలించిన కలెక్టర్**

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ బుధవారం జనగామలోని చిటకోడూరు రిజర్వాయర్‌ను పరిశీలించారు. డ్యాం ఆయకట్టు, తాగునీరు, తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. ధ క్షేత్ర స్థాయిలో 75 ఎస్ఆర్ఎస్‌పి అధికారుల సమావేశం నిర్వయిస్తామన్నాను. డ్యాంను సందర్శించిన వారిలో ఎస్ఈ సుధీర్, ఈఈ మంగిలాల్, రవి, ఏఈ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ వ్యాధి నిర్మూలనకు యువత పాటుపడాలి



ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధిః ఎయిడ్స్ వ్యాధి నిర్మూలనకు యువత పాటుపడాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఆకవరం శ్రీనివాస్ కుమార్ అన్నారు. నెహ్రూ యువ కేంద్రం వరంగల్ ఆధ్వర్యంలో ములుగు జిల్లాలోని సఖి కేంద్రంలో ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిధిగా జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఆకవరం శ్రీనివాస్‌కుమార్ మాట్లాడుతూ 15 సంవత్సరాల నుండి 29 సంవత్సరాల మధ్య వయస్సు వలనే ఎక్కువగా ఈ వ్యాధికి గురవుతున్నారని, ఎయిడ్స్ వ్యాధి పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని అవగాహన పెంచుకొని, నిర్లక్ష్యంగా ఉండకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా ఎయిడ్స్ హెచ్ఐవి వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష చూపించకుండా, సానుకూల దృక్పథంతో చూడాలని, ఎయిడ్స్ వ్యాధి నిర్మూలనలో యువత భాగస్వామ్యం కావాలని చెప్పారు. రిసోర్స్ పర్సన్స్ క్లస్టర్ ప్రాజెక్టు మేనేజర్ జ్యోతి, కౌన్సిలర్ రవీందర్‌లు, ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ జాతీయ యువజన అవార్డు గ్రహీత ఆకులపల్లి మధు, డిసిపిఓ ఓంకార్, పోనిక్ హరికృష్ణ, పిఓఐసి కృష్ణవేణి, డిసిపియూ చైల్డ్‌లైన్, సఖి, ఉమెన్ హబ్ సిబ్బంది, డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## యథేచ్ఛగా సాగుతున్న ఇసుక అక్రమ రవాణా



ప్రజాపక్షం/మల్హర్ : మండలంలోని ఇప్పలపల్లి, వల్లెంకుంట మానేరు నుంచి ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతుంది. రాత్రైతే చాలు పదుల సంఖ్యలో ట్రాక్టర్లు ఇప్పలపల్లి మానేరుకు చేరుకుంటున్నాయి. పట్టించుకునే వారు లేక పోవడంతో తెల్లర్లు మానేరు నుంచి ఇసుక రవాణా జోరుగా సాగుతుంది. మానేరు నుంచి ఇసుకను తీసుకొని వచ్చి గ్రామంలోని బహిరంగ ప్రదేశాల్లో ఇసుక డంపులను నిల్వ చేస్తున్నారు. అలా నిల్వ చేసిన ఇసుకను లారీల్లో వరంగల్, హన్మకొండ, హైద్రాబాద్కు తరలిస్తు లక్షలు గడిస్తున్నారు. ఇప్పలపల్లి, కేశారంపల్లి గ్రామాల్లో భారీగా ఇసుక డంపులను ఇళ్ల మధ్యలో, బహిరంగ ప్రదేశాలలో నిల్వ చేసి ఉంచారు. ప్రతి ఏడాది వేసవిలో మానేరు సమీపంలో ఉన్న ఇప్పలపల్లి, కేశారంపల్లి గ్రామాలకు నీటి సమస్య తప్పడం లేదు. ఇసుకను మానేరు నుంచి తరలించడం వల్ల భూగర్భ జలాలు ఇంకిపోయి నీటి ఎద్దడి సమస్య వేసవి ఆదిలోనే ఏర్పడేలా ఉంది. ప్రతి ఏడాది ఈ విధంగానే వేసవి ప్రారంభంకాగానే మానేరు నుంచి అక్రమంగా ఇసుకను తరలించడం షరా మాములంగానే సాగుతుంది. ఇప్పటికైన అధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణాకు చెక్ పెట్టడానికి చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

## గుడుంబా స్థావరాలపై పోలీసులు దాడులు



ప్రజాపక్షం/వెంకటాపురం(నూగూరు)ః మండలంలోని గుడుంబా స్థావరాలను సిఐ ఆర్ అశోక్ పోలీసులతో కలిసి బుధవారం దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా బెస్తగూడెం గ్రామ సమీపంలోని గోదావరి పరివాహక ప్రాంతంలో వ్యవసాయ భూమిలోని మెరప తోట వద్ద ప్రభుత్వ నిషేధిత గుడుంబా తయారు చేస్తున్నారనే సమాచారం మేరకు పోలీసు సిబ్బందితో కలిసి సిఐ తనిఖీ చేపట్టారు. బెస్తగూడెంకు చెందిన చెన్నూరి రాజు అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని 18 లీటర్ల గుడుంబా క్యాన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అనంతరం అక్కడ వెతకగా 50 లీటర్ల 10 డ్రమ్ములు, 100 లీటర్ల డ్రమ్ముల 1600 లీటర్ల బెల్లం పానకం వెంటనే అట్టి గ్రామానికి చెందిన యువత సహకారంతో అట్టి బెల్లం పానకం పారబోసి, డ్రమ్ములను, గుడుంబా తయారీకి సంబంధించిన సామన్లను ధ్వంసం చేశారు. అనంతరం అట్టి నిందితులను పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు. మండల ప్రజలు ఎవరైనా గుడుంబా తయారు చేసి, అమ్మని కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ దాడుల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రికి ఆహ్వాన పత్రిక అందజేత



ప్రజాపక్షం/కొహెడః తంగళ్ళపల్లి శ్రీ వేణుగోపాల స్వామి జాతర ఉత్సవాలకి రావాల్సిందిగా బీసీ సంక్షేమ శాఖ, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు తంగళ్ళపల్లి వేణుగోపాలస్వామి దేవస్థానం కమిటీ, ఎంపీటీసీ కోనే శేఖర్ ఆహ్వాన పత్రిక అందజేశారు.ఈ కార్యక్రమంలో చిగిరి రాజమల్లయ్య, చిగిరి లక్ష్మణ్, కోనవేణి బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఎన్నిక

ప్రజాపక్షం/బెజ్జంకిః విద్యారంగాన్ని బలోపేతం చేయడం కోసం ప్రభుత్వం గతంలో ఉన్న పాఠశాలల నిర్వహణను రద్దు చేసి నూతనంగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీని బుధవారం ఎన్నుకున్నాట్లు ప్రధానోపాధ్యయులుశంకరాచార్యులు తెలిపారు. కమిటీ అధ్యక్షురాలిగా నల్లాల వనిత,కన్వినర్‌గా ప్రదానోపాధ్యాయులు, ఒక్కోక్క తరగతి నుండి ముగ్గురు ఎస్సీ, ఎస్టీ మహిళలతో పాటు 15 మందితో కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## తనిఖీల్లో అలసత్వం వద్దు...



ప్రజాపక్షం/రామాయంపేట: చెక్‌పోస్టుల వద్ద తనిఖీల్లో అలసత్వం ఉండరాదని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినందున జిల్లా సరిహద్దు ప్రాంతాలతో పాటు వివిధ చోట్ల పోలీస్ చెక్‌పోస్టులను ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ బుదవారం మెదక్ కామారెడ్డి శివారులో దామరచెర్వు వద్ద, మెదక్ రోడ్‌లో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులను తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే అనుమతించాలని, 50వేల రూపాయలకు మించి నగదు ఉన్నట్లయితే సరైన పత్రాలు అందుబాటులో ఉంచుకొని తనిఖీ అధికారులకు చూపించాలన్నారు. ఆయన వెంట ఆర్డీవో, తహాశీల్దార్ సిబ్బంది ఉన్నారు.

## ఏసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ



ప్రజాపక్షం/మహాముత్తారం : గర్భిణీలు తల్లిదండ్రులు చిన్నారులు వారి యొక్క ఆరోగ్యమే లక్ష్యంగా ప్రభుత్వం చేస్తున్న కృషిని అంగన్వాడీ కేంద్రాల ద్వారా పోషణ పక్వాడ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసి మహిళలకు అవగాహన కల్పిస్తున్నట్లు ఐసిడిఎస్ సూపర్వైజర్ మమత అన్నారు. బుధవారం యామన్‌పల్లి, ములుగు పెల్లి, కనకనూర్ గ్రామపంచాయతీలో పరిధిలో ఉన్న అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఆహ్వాన సదస్సులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మేము ఇస్తున్న తినుబండారాలు వాటి యొక్క పోషక వివరణ తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు ఆదిలక్ష్మి, రజిత, ప్రమీల, స్వప్న, లక్ష్మి, రాజమణి, భాగ్యలక్ష్మి, రాజేశ్వరి, ఆశ వర్కర్లు గర్భవతులు బాలింతలు చిన్నారులు పాల్గొన్నారు.